భవిష్యత్తును పూర్తి అవగాహనతో ఎంపిక చేసుకోవాలి

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డీఈవో

- **డీఈవో రమేశ్‌కుమార్**

బిజినేపల్లి, ఏప్రిల్ 4 : పదోతరగతి అనంతరం విద్యార్థులు భవిష్యత్తును పూర్తి అవగాహనతో ఎంచుకోవాలని డీఈవో రమేశ్‌కుమార్ అన్నారు. శుక్రవారం బిజినేపల్లిలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు తమ ఆసక్తికి అనుగుణంగా కెరీర్‌ను ఎంపిక చేసుకున్నట్లయితే మంచిభవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రస్తుతం తీసుకున్న నిర్ణయాలే భవిష్యత్తును తీర్చిదిద్దుతాయన్నారు. ఇన్‌చార్జి ఎంఈవో రఘునందన్‌శర్మ, షర్ఫొద్దీన్, శోభారాణి, నాగలక్ష్మి తదితరులు ఉన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నరేందర్‌రెడ్డి

నరేందర్‌రెడ్డి

కల్వకుర్తి, ఏప్రిల్ 4 : కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నరేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా జయంత్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా మల్లేశ్, సంయుక్త కార్యదర్శిగా మల్లేశ్‌యాదవ్, కోశాధికారిగా ఆంజనేయులు, లైబ్రరీ ఇంచార్జీగా ప్రశాంత్, ప్రెస్ కార్యదర్శిగా రాంగోపాల్‌ను ఎన్నుకున్నారు. నూతన బార్ అసోసియేషన్ కమిటీని న్యాయవాదులు అభినందించారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు వెంకటరమణ, సీనియర్ న్యాయవాదులు వెంకట్‌గౌడ్, లక్ష్మీ నారాయణ, భాస్కర్‌రెడ్డి, కృష్ణయ్య, ఏజీపీలు వెంకట్‌రెడ్డి, లక్ష్మణ్‌రాజ్,వెంకటేశ్, నాగరాజు శ్రీకాంత్, శేఖర్, నరేశ్, జంగయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలిక తల్లిదండ్రులకు అప్పగింత

తిమ్మాజిపేట, ఏప్రిల్ 4 : మానసికస్థితి సరిగా లేని ఓ బాలిక ఇంటి నుంచి తప్పిపోగా రైల్వేపోలీసులు, చైల్డ్‌వెల్ఫేర్ అధికారులు బాలికను తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. వివరాల్లోకి వెళితే మండలంలోని చేగుంటకు చెందిన అమ్ములు (13) మానసికస్థితి సరిగ్గా లేకపోవడంతో ఈ నెల 1న సాయంత్రం ఇంటినుంచి వెళ్లిపోయింది. ఈ క్రమంలో మరుసటిరోజు ఆ బాలిక గద్వాల రైల్వేస్టేషన్‌లో తిరుగుతుండగా, గమనించిన అక్కడి రైల్వేపోలీసులు చేరదీసి వివరాలను తెలుసుకొని నాగర్‌కర్నూల్ చైల్డ్‌వెల్ఫేర్ సమాచారం ఇచ్చారు. దీంతో శుక్రవారం 1098 కు చెందిన కోఆర్డినేటర్ మౌనిక, మరో అధికారిని కవిత,టీం సభ్యులు మల్లేశ్, మధులు బాలికను చేగుంట గ్రామంలో తల్లిదండ్రులకు అప్పగించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత గడ్డం చెన్నయ్యలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి

వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

నాగర్‌కర్నూల్ టౌన్, ఏప్రిల్ 4: పట్టణంలోని 23వ వార్డులోని రాఘవేంద్ర కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం జిల్లా కేంద్రంలోని పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ నరేశ్‌బాబుకు భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 23వ వార్డులోని రాఘవేంద్ర కాలనీలో వీధిలైట్లు లేక కాలనీవాసులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఉదయం, సాయంత్రం అనేక మంది మహిళలు రోజువారీగా వాకింగ్‌కు వెళ్తుంటారని, రోడ్డుపై వీధిలైట్లు లేక మహిళలు చీకట్లో బయటకు రావాలంటే భయాందోళనకు గురవుతున్నారన్నారు. డ్రైనేజి మ్యాన్ హోల్స్ మూతలు లేక పోవడంతో దుర్వాసన వస్తుందని, అండర్ గ్రౌండ్ డ్రైనేజిలు అపరిశుభ్రంగా ఉన్నాయని పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కాలనీవాసులు అంజనమ్మ, స్వాతి, నవనీత ఉన్నారు.

రిటైర్డ్ ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

అచ్చంపేట ఆర్టీసీడిపోఎదుట ధర్నా చేస్తున్న రిటైర్డ్ కార్మికులు

అచ్చంపేట రూరల్, ఏప్రిల్ 4 : ఆర్టీసీ సంస్థ అభివృద్ధికోసం అహర్నిశలు పనిచేసి వయస్సురీత్యా ఉద్యోగ విరమణ పొందిన తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీడిపో ఎదుట ధర్నా చేసిన ఘటన శుక్రవారం అచ్చంపేటలో చోటుచేసుకున్నది. స్టాప్‌అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో డిపో గేటు ఎదుట ఎదుట ధర్నాను చేపట్టారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి రిటైర్డ్ కార్మికులు రాములు, జంగమ్మ మాట్లాడుతూ రిటైర్డ కార్మికులకు రావాల్సిన టెర్మినల్ లీవ్, ఎన్క్యాస్మెంట్, గ్రాడ్యుయేట్ రిటెర్డు అయిన నెలలోపు చెల్లించాల్సి ఉన్న ఆరు నెలలైన చెల్లించలేదని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్రప్రభుత్వం కనీస పెన్షన్‌స్కీం రూ.9వేలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. జాప్యం విడనాడి రివెంజ్ పీపీవోలు చెల్లించాలన్నారు. ప్రభుత్వం డిమాండ్లను అమలు చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలను చేపతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అనంతరం ఆర్టీసీ సిబ్బందికి వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ కార్మికులు ఎంఆర్‌రెడ్డి, పీవీచారి, హబీబ్, శంకర్, శ్రీశైలం, శేఖర్, కుద్దుస్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

మండల కేంద్రం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయంపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. – బిజినేపల్లి, ఏప్రిల్ 4

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

పాస్‌పోర్టు పోయినది
నేను ATHIYA BEGUM D/o NIZAMUDDIN, వయస్సు 33, నివాసం: H.No: 27-19, నిమ్మబావి గడ్డ, బాదేపల్లి గ్రా., జడ్చర్ల మం., మహబూబ్‌నగర్ జిల్లా. నా యొక్క Passport No: W4074607, తేది: 14-03-2025 రోజున మా ఇంటి నుండి కావేరమ్మ పేటకు బైక్‌పై వెళ్ళుతుండగా మార్గమధ్యలో పడిపోయినది ఎంతకు వెతికినా దొరకలేదు. కావున ఎవరికైనా దొరికినచో ఈ క్రింది సెల్ నెంబర్ కి సంప్రదించండి
7995688313

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అర్జెంటుగా కావలెను
★అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వసతి సౌకర్యం కలదు. మంచి జీతం కలదు. సంప్రదించండి: 9392663777, 9246663777.
NT-329238

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

- **తాగునీటి సమస్య లేకుండా చూడాలి**
- **కలెక్టర్ బదావత్ సంతోష్**

వీసీలో పాల్గొన్న కలెక్టర్ సంతోష్, ఇతర అధికారులు

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 4 : ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలని, రాజీవ్ యువ వికాసం దరఖాస్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, వేసవి నేపథ్యంలో తాగునీటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు దేవసహాయం, అమరేందర్, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ అధికారులు, జిల్లా అధిరులతో ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, తాగునీటిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేదలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని 400 నుండి 500 స్క్వేర్‌ఫీట్లలోపు ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా ఇల్లు నిర్మించుకునేందుకు జిల్లాలో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మొదటి విదతగా జిల్లాలో 861 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందన్నారు. వారందరికీ ఇల్లు కట్టుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

జిల్లాలో తాగునీటి సరఫరాకు సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని, వేసవికాలం యాక్షన్‌ప్లాన్ ప్రకారం మున్సిపల్, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, ఎంపీడీవోలు గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు ప్రణాళిక సిద్ధం చేసుకొని ప్రజలకు తాగునీరు అందించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. నీటి సమస్య ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. రాజీవ్ యువవికాస పథకం ద్వారా జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నదని, నిరుద్యోగ యువత పథకానికి దరఖాస్తు సమర్పించాలని సూచించారు.

పారదర్శకంగా సన్నబియ్యం పంపిణీ

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 4 : జిల్లాలో సన్నబియ్యం పంపిణీ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని కలెక్టర్ సంతోష వివరించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిలు ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సన్నబియ్యం పంపిణీపై సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ సంతోష్, అదనపు కలెక్టర్ అమరేందర్‌లు పౌరసరఫరాల అధికారులతో కలిసి పాల్గొన్నారు. వీసీలో మంత్రి మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు చెందిన వారు కూడా నాణ్యమైన సన్నబియ్యంతో కూడినభోజనం చేయాలనే ఉద్దేశంతో ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. సుమారు రూ.13వేల కోట్ల భారం పడుతున్నప్పటికీ పేద కుటుంబాలకోసం ఈ పథకాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఆహారం భద్రతను ఆచరణాత్మక రూపంలో కల్పించినట్లయ్యిందన్నారు. రాష్ట్రంలోని సుమారు 80 నుంచి 84 శాతం మంది నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం అందుతుందని మంత్రి స్పష్టం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సన్నబియ్యం పంపిణీ పారదర్శకంగా జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలోని 558 రేషన్ దుకాణాల్లో 2 లక్షల 43 వేల, 107 రేషన్ కార్డులు ఉన్నాయని, వాటిని 4946.455 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం కేటాయింపులు అయ్యాయని, ఆదివారం కల్లా వందశాతం అన్ని రేషన్ షాపుల్లో స్టాక్ ఉండేలా చర్యలు చేపట్టినట్లు వివరించారు.

600 కేజీల నల్లబెల్లం పట్టివేత

- ఇద్దరిపై కేసు నమోదు
- ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి

పట్టుబడిన నల్లబెల్లంతో ఎక్సైజ్ అధికారులు

చారకొండ, ఏప్రిల్ 4 : సారా, బెల్లం, పటిక విక్రయించిన చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చారకొండ, సిరుసనగండ్ల, అగ్రహారంతండాల్లో ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాల ఆధ్వర్యంలో విస్తృతంగా సారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. సిరుసనగండ్ల సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో దాడులు చేపట్టినట్లు చెప్పారు. అగ్రహారంతండాలో అక్రమంగా నిల్వ ఉంచిన 20 బస్తాలు(600 కేజీలు, 30 కేజీల పటిక, 20 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దాడులో పట్టుబడిన ఇద్దరిపై కేసునమోదు చేసి అరెస్టు చేసినట్లు ఆయన వివరించారు. సిరుసనగండ్ల ఉత్సవాల్లో సారా, మద్యంపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు చెప్పారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐశారద, సిబ్బంది రామకృష్ణారెడ్డి, రఘు, మహేశ్, భీమమ్మ, నార్యా తదతరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

ఉప్పునుంతల, ఏప్రిల్ 4 : పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను రికవరి చేసి బాధితుడికి అందచేయడం జరిగిందని ఎస్సై వెంకట్‌రెడ్డి శుక్రవారం సాయంత్రం తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం.. నెలరోజుల కిందట అచ్చంపేట మండలం సింగారం గ్రామానికి చెందిన అంతయ్య డిండి నుంచి తన గ్రామానికి వెళ్తుండగా వెల్టూర్ స్టేజీ వద్ద తన సెల్‌ఫోన్‌ను పొగొట్టుకున్నాడు. వెంటనే పోలీస్‌స్టేషన్‌లో సెల్‌ఫోన్ మిస్సింగ్ కాంప్లేట్ ఇవ్వగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా అతని ఫోను రికవరీ చేసి శుక్రవారం అతడికి ఇచ్చారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

లింగాల, ఏప్రిల్ 4 : మండలంలోని కొత్తకుంటపల్లి గ్రామానికి చెందిన సొడమోనిసాయి (20) చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకున్నది. ఎస్సై నాగరాజు తెలిపిన కథనం ప్రకారం.. కొత్తకుంటపల్లి నుంచి సాయి, మధు అనే యువకులు ద్విచక్ర వాహనంపై వరికోత మిషన్ కోసం మండలంలోని అంబట్‌పల్లి గ్రామానికి వెళ్తుండగా మార్గమధ్యలో ద్విచక్రవాహనం అదుపుతప్పి పక్కనే ఉన్న చెట్టుకు ఢీకొట్టడంతో సాయికి తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. గాయపడిన సాయికి 108అంబులెన్స్‌లో నాగర్‌కర్నూల్ ఏరియా దవాఖానకు తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి వైద్యుల సలహామేరకు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి వివాహం కాలేదు. తండ్రి శ్రీను ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అనుమానాస్పదంగా ఉరేసుకొని యువకుడి మృతి

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 4: జిల్లా కేంద్రంలోని హౌజింగ్ బోర్డు బీసీ కాలనీలో ఓ యువకుడు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శుక్రవారం చోటు చేసుకున్నది. బీసీ కాలనీకి చెందిన సాయికుమార్(21) అనే యువకుడు అనుమానాస్పద స్థితిలో నివాసం ఉంటున్న ఇంట్లో ఉరేసుకొని మృతి చెందాడు. డ్రైవింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్న సాయికుమార్ ఆత్మహత్య చేసుకన్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు దవాఖానకు తరలించేందుకు ప్రయత్నించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనపై అనుమానాస్పదంగా మృతి చెందినట్లు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఫర్టిలైజర్ డీలర్లకు అవగాహన సదస్సు

బిజినేపల్లి, ఏప్రిల్ 4 : మండల కేంద్రంలోని రైతువేదికలో 2025-26 సంవత్సరానికి సంబంధించి సంసిద్ధతపై విత్తన, క్రిమిసంహారక మందులు, ఎరువులపై డీలర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ పూర్ణచంద్రారెడ్డి మాట్లాడుతూ డీలర్లు స్టాక్ రిజిస్టర్ బిల్ బుక్కులు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని, లైసెన్స్‌లు, ధరలు, స్టాక్ బోర్డులను దుకాణాల ఎదుట బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఎంఆర్‌పీ ధరలకంటే ఎక్కువగా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, నకిలీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏవో నీతి, డీలర్లు ఉన్నారు.

నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

చారకొండ, ఏప్రిల్ 4 : నర్సరీలపై నిర్లక్ష్యం చేయకుండా ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని ఎంపీడీవో ఇసాక్‌హుస్సేన్ అన్నారు. శుక్రవారం మండలంలోని సిరుసనగండ్లలో నర్సరీలో మొక్కలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల సంరక్షణకు కృషి చేయాలన్నారు. ఆయన వెంట కార్యదర్శి సురేందర్‌రెడ్డి ఉన్నారు.

వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

- **జిల్లా కేంద్రంలో నిరసన, ర్యాలీ**

నాగర్‌కర్నూల్ ఆర్డీవో కార్యాలయం వద్ద ముస్లింల ధర్నా

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 4: వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ముస్లిం మైనార్టీ నాయకుడు, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు హబీబ్‌ఉర్ రహెమాన్ ఆధ్వర్యంలో ముస్లింలు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా జామామస్జీద్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ముస్లింలకు మద్దుగా బీఎస్పీ నాయకులు మద్దతు తెలిపి ఆందోళనలో పాల్గొన్నారు. ఆర్డీవో కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నానుద్దేశించి మైనార్టీ నాయకులు హబీబుర్ రహెమాన్, మహ్మద్ హబీబ్‌ఖాన్, ముస్లింహక్కుల సాధనసమితి అధ్యక్షుడు మహ్మద్ నిజామ్, వక్ఫ్ కాంప్లెక్స్ కమిటి కార్యదర్శి పఠాన్ అబ్దుల్లా ఖాన్, జామ మస్జీద్ కమిటి ఉపాధ్యక్షుడు మహ్మద్‌ఖాదర్, ముస్లిం సంఘాల పెద్దలు మహ్మద్ సాధిక్‌పాషా, యాకుబ్ బావజీర్, మహ్మద్ ఖాజాబాబా, బీఎస్పీనాయకుడు పృథ్వీరాజ్ తదితరులు మాట్లాడుతూ ముస్లింల హక్కులను కాలరాయడానికి కేంద్రంలోని బీజేపీ, దాని భాగస్వామ్య పక్షాల ప్రభుత్వం కుట్ర పన్నిందని ఆరోపించారు. వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకొని బిల్లు చట్టరూపం దాల్చకముందే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వక్ఫ్ కాంప్లెక్స్ కమిటీ బాధ్యులు, బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న మైనార్టీలు

వక్ఫ్ బిల్లులు రద్దు చేయాలి

కల్వకుర్తి, ఏప్రిల్ 4 : పార్లమెంట్‌లో ఆమోదం పొందిన వక్ఫ్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పట్టణంలో ముస్లింలు ర్యాలీ నిర్వహించారు. ప్రధాని, హోంమంత్రి, సీఎంలు చంద్రబాబు, నితీశ్‌కుమార్‌ల దిష్టిబొమ్మలను దహనం చేశారు. అనంతరం ఆర్టీవో శ్రీనూనాయక్‌కు వినతి పత్రం ఇచ్చారు.

ప్రతి పేదోడికి సన్నబియ్యం అందాలి

- **అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ**

అచ్చంపేట టౌన్, ఏప్రిల్ 4 : సన్నబియ్యం ప్రతిపేదోడు అందాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. సన్నబియ్యం పథకాన్ని శుక్రవారం పట్టణంలోని పలురేషన్ దుకాణాల్లో ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు, ఆర్డీవో మాధవి, తాసీల్దార్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

చారకొండలో..

చారకొండ, ఏప్రిల్ 4 : సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మండలంలోని తిమ్మాయిపల్లి, ఎర్రవెల్లి గ్రామాల్లో శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు జైపాల్, నాగార్జున పాల్గొన్నారు.

పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి, ఏప్రిల్ 4: మండల కేంద్రంలో శుక్రవారం సన్న బియ్యం పథకాన్ని తాసీల్దార్ విజయసింహా ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ దొబ్బల రేణు, మాజీ సర్పంచ్‌లు సువర్ణమ్మ తదితరులు ఉన్నారు.

అచ్చంపేట మండలంలో..

అచ్చంపేట రూరల్, ఏప్రిల్ 4 : పల్కపల్లిలో శుక్రవారం ఆర్డీవో మాధవి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, ఏప్రిల్ 4 : అర్హులైన వారికి సన్న బియ్యం అందజేస్తామని తాసీల్దార్ ప్రమీల అన్నారు. వెల్టూర్‌లోని లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

పెత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 4 : మండలంలోని వెన్నచెర్ల, దేవుని తిర్మలాపూర్, నక్కలపల్లి, దేదినేనిపల్లి గ్రామాల్లో శుక్రవారం డిప్యూటీ తాసీల్దార్ రమేశ్ నాయక్ సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ నరసింహా ఉన్నారు.

ఎంఈవో, ఉపాధ్యాయుల నిర్లక్ష్యం

విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం?

నాగర్‌కర్నూల్ రూరల్, ఏప్రిల్ 4 : నాగర్‌కర్నూల్ మునిసిపాలిటీ పరిధిలోని ఎండబెట్ల జడ్పీహైస్కూల్ విద్యార్థులను జిల్లా కేంద్రంలోని హైస్కూల్‌కు ట్రాక్టర్‌పై తరలించారు. వివరాల ప్రకారం.. జిల్లాక ఏంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌ల్లో జరుగుతున్న స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ కోసమని విద్యార్థులను మండుటెండలో ట్రాక్టర్ ఇంజన్‌పై ట్రాలీబాడీపై నిండుగా కూర్చొబెట్టి ఉపాధ్యాయుల పర్యవేక్షణ లేకుండా తరలించడంపై సర్వత్ర విమర్శలకు తావిస్తుంది. నిర్లక్ష్యంగా ట్రాక్టర్లపై తరలించడం ఏంటని మండల విద్యాధికారిపై పాఠశాల ఉపాధ్యాయులపై తల్లిదండ్రులు, పలువురు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ట్రాక్టర్ ట్రాలీపై విద్యార్థుల తరలిస్తున్న దృశ్యం

కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నాగర్‌కర్నూల్ టౌన్, ఏప్రిల్ 4 : జిల్లా కేంద్రంలోని ఎల్ఐసీ ఆఫీస్ పక్కన పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి ప్రారంభించారు. జిల్లా కేంద్రంలో జిల్లా మహిళా సమైక్య భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఎస్సీ కార్యాలయ సమీపంలో రూ.5కోట్ల నిధులను మంజూరు చేశారన్నారు. క్యాంపు కార్యాలయంలో 150మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్, 46సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.

పీహెచ్‌సీని తనిఖీచేసిన డీఎంహెచ్‌వో

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 4 : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. ఇన్‌పేషెంట్, అవుట్ పేషెంట్ వివరాలను వైద్యసిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ఆమెవెంట వైద్యాధికారులు తదితరులున్నారు.

పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి

ఉద్యోగ విరమణ తప్పనిసరి

మండలప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న లక్ష్మీ నర్సింహాగౌడ్ పదవీ విరమణ కార్యక్రమానికి డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ.. ప్రతిఉద్యోగికి పదవీ విరమణ సహజ పక్రియ అన్నారు. ఉద్యోగవృత్తిలో చేసిన సేవలు ఎప్పటికీ సజీవంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో అదనపు డీఎంహెచ్‌వో నారాయణస్వామి తదితరులు ఉన్నారు.

ఉయ్యాలవాడలో న్యాయ విజ్ఞాన సదస్సు

మాట్లాడుతున్న జిల్లా సెషన్స్ జడ్జి రాజేశ్‌బాబు

నాగర్‌కర్నూల్ రూరల్, ఏప్రిల్ 4 : జి